# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా కానీ సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా 24 గంటలలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో ఎన్నికల కోడ్ వర్తించదని కానీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు, టీవీ యాడ్స్ చేయరాదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



**యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలి...**

యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పలిమెల, మహాముత్తారం మండలాల యాస్పిరేషన్ పారా మీటర్లు నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాస్పిరేషన్ ఇండికేటర్స్ నమోదు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టమైన సమయానికి పూర్తిచేయాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం వంటి విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి, గ్రామ స్థాయిలో డేటా నమోదు లో ఎలాంటి లోపాలు, వ్యత్యాసం రాకుండా ఖచ్చితత్వం వుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా, వసతులు, అభివృద్ధి సూచికలు, శిశు, మాతృ ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పంటల ఉత్పాదకత వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసి, సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరీ, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యానవనశాఖ అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, యాస్పిరేషన్ ఫెలో పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

**స్ట్రాంగ్ రూం ఏర్పాటుకు భవన పరిశీలన...**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ పాఠశాలలోని భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముకు రంగులు వేయించాలని, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. నిరంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కొరకు హాల్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఓట్లు లెక్కింపు సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం వర్గానికి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ రూము, లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కాటారం మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూము లెక్కింపు. కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు తక్షణం పనులు మొదలుపెట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పొరపాట్లు లేకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలే...**

చిన్న పొరపాటుకు తావులేకుండా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు నిర్వహణలో నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంగం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, బహుమతులు పంపిణీపై పటిష్టమైన నిఘా ఉండాలని తెలిపారు. చెక్ పోస్టులలో వాహనాలను నిశిత పరిశీలన చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన అంశాలపై ప్రతి రోజు సమగ్ర నివేదికలు అందచేయాలని సూచించారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ స్వీకరణ నుంచి ఫలితాలు వెలువడే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సమస్య వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాన్ పవర్, బ్యాలెట్ బాక్సులు, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ అండ్ కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాలపై నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నివారణకు ముందు వరుసలో ఉన్నాం

**బాలికలు స్వేచ్ఛగా జీవించేందుకు కృషి చేద్దాం**

**ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) :** జిల్లాల్లో అధికారులు, ప్రజలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు ముందు వరుసలో పనిచేస్తున్నామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. మంగళవారం ఆమె బాల్యవివాహాలపై ఒక ప్రకటన విడుదల చేశారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జే ఆర్ సి భాగస్వామిగా వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో బాలల రక్షణకు పనిచేస్తుందని, గత మూడు సంవత్సరాల్లో ఆర్డీఎస్ సంస్థ బాల్యవివాలను నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించిందని ఆమె చెప్పారు. బాలికలను స్వేచ్ఛగా జీవించేందుకు విద్యపై అవగాహన, చట్టపరమైన జోక్యం కలిసి వస్తే బాల్యవివాహాలను 2030 నాటికి నిర్మూలించవచ్చని చెప్పారు. భారతదేశంలో బాల్యవివాహాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాజా నివేదిక ప్రకారం బాలికల వివాహాలు 69 శాతం, బాలుర వివాహాలు 72 శాతం తగ్గాయని పేర్కొన్నారు. జస్టిస్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన నివేదికలో బాల్యవివాహాల నిరోధానికి అరెస్టులు, ఎఫ్ఐఆర్ లు వంటి చట్టపరమైన చర్యలు ప్రధానమైన



అడ్డంకులుగా పనిచేశాయని వెల్లడించిందన్నారు.దేశవ్యాప్తంగా 250కు పైగా ఎన్జీవోలతో కలిసి జేఆర్సి ప్రస్తుతం 451 జిల్లాల్లో పనిచేస్తుందని చెప్పారు. బాలికల విద్యకు అడ్డంకులుగా పేదరికం 88 శాతం, సదుపాయాలు లేకపోవడం 47 శాతం, భద్రతా సమస్యలు 42 శాతం, రవాణా సౌకర్యం 24 శాతంగా ప్రధానంగా గుర్తించబడ్డాయని అన్నారు. బాల్య వివాహాలకు కారణంగా పేదరికం 91 శాతం, బాలికల రక్షణ 44 శాతం, సాంప్రదాయాలు, ఆచారాలు కూడా కారణమని ఆమె వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనలో అస్సాం రాష్ట్రం 84 శాతంతో ముందంజలో ఉండగా, మహారాష్ట్ర, బీహార్ 70 శాతం, రాజస్థాన్ 66 శాతం, కర్ణాటక 55 శాతం, మిగతా రాష్ట్రాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బాల్య వివాహాలపై ఈ నివేదికలు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయని, ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చిన్నమ్మ థామస్ చెప్పారు. జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల్లో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ బాల్య వివాహాల నిర్మూలనకు పనిచేస్తున్నామని ఆమె వివరించారు. అందరు సహకారం అందిస్తే భవిష్యత్తులో బాల్యవివాహాల నుండి విముక్తి పొందవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) :** కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని స్రవంతమ్మ దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో గల బంగారు మైసమ్మ తల్లి ఆలయ అమ్మవారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజున భక్తులకు దుర్గాదేవి రూపాన దర్శనమిచ్చారు. వేకువజామునే అర్చకులుచే ప్రత్యేక పూజలు ఆలయంలో నిర్వహించారు. మహాచండి రూపంలో భక్తుల అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ శాఖ ఉన్న గ్రామపంచాయతీలో పోటీ చేయాలి

**నామినేషన్లకు అభ్యర్థులను కేటాయించాలి**

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

**ఖమ్మం డివిజన్ కార్యదర్శి, వై ,విక్రమ్, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ 30(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని ఏకైక మండలమైన రఘునాథపాలెం మండల వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రుణ నాగేశ్వరావు అన్నారు. మంగళవారం ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులతో శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావే శాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ....ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సిపిఎం పార్టీ ద్వారా సమస్యల పరిష్కారం అయినా వాటిని ఆయా గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రశ్నించే గొంతుకను గ్రామ ప్రజలు ఇలాంటి ఇబ్బందులు ఊడిదడుగులు ఉన్న సిపిఎం పార్టీ కార్యకర్తలను గెలిపించాలన్నారు. సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వర రావు, చింతగుర్తి శాఖ కార్యదర్శి, నాగయ్య, జింకల తండా సిపిఎం పార్టీ నాయకులు, షేక్ ఇమామ్, పరికల బోడు తండా సిపిఎం పార్టీ నాయకులు, గుగులోత్ కుమార్, పువ్వాడ ఉదయ నగర్, సిపిఎం పార్టీ నాయకులు, కూచిపూడి నరేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు**

**దమ్మపేట, సెప్టెంబర్ 30(నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్లపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని, ఎందుకంటే కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఏం చేసిందో ప్రజలకు చాలా వరకు అవగాహన వచ్చిందని అన్నారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విసుగు చెందిన ప్రజలు ఇప్పుడు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించి ప్రజలకి న్యాయం



చేసే విధంగా అందరు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాంలీలా కారక్రమాన్ని కావాలని అడ్డుకుంటున్నా కాంగ్రెస్

**బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్**



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ లోగల మార్క్ ఫెడ్ మైదానంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా దసరా రోజున నిర్వహించే రాంలీలా కారక్రమాన్ని నిర్వహించకుండా మార్క్ ఫెడ్ గేట్ కు తాళం వేయడాన్ని నిరసిస్తూ, బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గేట్ ఎదురుగా ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. గేట్ ముందర బయటయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ మాట్లాడుతూ,గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కావాలని అడ్డుకోవాలని చూస్తోందన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ కి కనీసం ఒక్క కార్పొరేటర్ కూడా లేదని ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని దీన్ని జరిపే బాధ్యత గణేష్ ఉత్సవకమిటీదని వారన్నారు.గతం లో ఎన్నడు ఇలాంటి ఇబ్బందులు ఎప్పుడూ ఎదురు కాలేదని ఇప్పుడు మాత్రం.కావాలని కాంగ్రెస్ నాయకులు ఆటంకం కల్పిస్తున్నారని ఆరోపించారు. మార్క్ ఫెడ్ డి.ఎం కి సుడా చైర్మన్ తో పాటు మంత్రి ఫోన్ చేసి వేడుకలు జరపకుండా చూడాలని ఆదేశించినట్టు వారుఆరోపించారు.వందలాది మంది పోలీసులను మోహరించిన సరే ఈ కార్యక్రమం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఉత్సవ కమిటీతో చర్చించి అనుమతులు కల్పించాలని లేని పక్షంలో ప్రజలే తాళాలు పగులగొట్టి కార్యక్రమం జరుపుకుంటారనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇది హిందువుల ఆధ్యాత్మిక కార్యక్రమనీ .. దీన్ని అడ్డుకోవాలని చూస్తే..ప్రజలే గేట్ తాళాలు పగలగొట్టి వేడుకలు చేసుకుంటారని హెచ్చరించారు. ఈసాయంత్రం లోగా స్పష్టత ఇవ్వాలన్నారు లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే మాకు బాధ్యత ఉండదనీ, పోలీస్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు హిందువుల మనోభావాలు దెబ్బతీయడం తగదనీ కరీంనగర్‌లో 15 చోట్ల ఉత్సవాలు జరుగుతు న్నాయని కానీ ఇక్కడ మాత్రమే అడ్డుకోవడంలో ఏంటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రెడ్డవేణి మధు కొత్తపెల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, డివిజన్ మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ , మాజీ కార్పొరేటర్లు పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి అని, ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీకి చెందిన పందిల్వార్ ఆకాష్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కోనేరు రాగా ప్రసాద్, రాము, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు. మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 6మండలాలు ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకరపట్నం, వీణవంక, వి సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాలు చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు.మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.నాలుగో విడతలో హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు.జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి ప్రతినిధులు నాంపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ, వాసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ ప్రతినిధి కే.మణికంఠ రెడ్డి, ఏఐఎంఐఎం ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బి.ఎస్.పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

## సత్యశోధక సమాజ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలి

**సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ అనురాధ, డివిజన్ కార్యదర్శి శివబాబు**




**జవహర్ నగర్, సెప్టెంబర్ 30 (నినాదం):** బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ మేడ్చల్ జిల్లా కమిటీ అనురాధ డివిజన్ కార్యదర్శి శివబాబు అన్నారు. సత్యశోధక సమాజ్ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లోని నీలం రామచంద్రయ్య భవన్లో న్యూ డెమోక్రసీ జిల్లా ఇన్చార్జి అనురాధ డివిజన్ కార్యదర్శి శివబాబు ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో మార్పు సంభవిస్తుందని మూఢన మ్మకాలను భారత్లో ఆధునికత వైపు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. తాను చదువుకోవడమే కాకుండా స్త్రీల కోసం ప్రత్యేకంగా పాఠశాలను నెలకొల్పి చదువును అందించిన ఘనత సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని రాజ్యాన్ని సుస్థిరం చేయడానికి ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కార్మికుల పొట్టగొడుతూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి దేశ సంపదని ఆదాని అంబానీలకు కట్టబెడుతున్న కేంద్రంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, యాదన్న, రామిరెడ్డి, మనేమ్మ, పుణ్యవతి, యాదమ్మ, రాములు ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు,**

## మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ జంట సర్కిళ్లైన కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాలలో దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 1 అక్టోబర్ 2025


## సహకార సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం

**-పిఏసిఎస్ అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30(నినాదం):** సహకార సంఘం బలోపేతం చేయడమే తన ల క్ష్యమని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్ప ష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘంలో 131వ. సాధారణ సర్వసభ సమావేశము అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన సంఘం ఈరోజు అభివృద్ధి బాటలో ఉంది అంటే దానికి కారణం మన సంఘసభ్యులేనని, రైతులు తీసు కున్న అప్పు లను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3% వడ్డీ రాయితీ వర్తించునని ఇట్టి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోగల రని వారు అన్నారు. ఈ సమావేశంలో సీఈవో సంతోష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పన్నాల రాములు, సురేష్ రెడ్డి, గోపయ్య, రాజయ్య, ఓ దెలు, కమలమ్మ, పోచమ్మ, పద్మ, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు సమర్థవంతంగా తమ బాధ్యతలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వనపర్తి జిల్లాలో ఎన్నికల నియమావళి ప్రకారం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సంబంధిత నోడల్ అధికారులు తమ బాధ్యతలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్, ట్రాన్స్పోర్ట్, మీడియా మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ తదితర విభాగాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రతి విభాగానికి సంబంధించిన నోడల్ అధికారి తన బాధ్యతలను ఎన్నికల నియమావళి నిబంధనలు చదువుకొని తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారి వారిగా బాధ్యతలపై అవగాహన కల్పించి బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన సయ్యద్ సోఫియాలను సన్మానించిన డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( నినాదం) :** ఇటీవల వెలువడిన నీట్ పరీక్ష ఫలితాలలో మామడ మండలం, పోన్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఆజాం మనవడు సయ్యద్ సోఫియాన్ మంచి ర్యాంకు సాధించి, ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సంపాదించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీహరి రావు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో సయ్యద్ సోఫియాన్ ను శాలువాతో సన్మానించారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్లల లింగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అర్గుల రమణ అంబేకర్ ప్రసాద్, శ్రీహరి మహేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధిధాత్రి అలంకరణలో జ్ఞాన సరస్వతి అమ్మవారు



**నిర్మల్ ప్రతినిధి,బాసర సెప్టెంబర్ 30(నినాదం):** నిర్మల్ జిల్లా బాసర పవిత్ర పుణ్యక్షేత్రం జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆల యంలో శారదియ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతి అమ్మవారు రోజు కొక అలంకారంలో భక్తు లకు దర్శనమిస్తున్నారు. మంగళవారం 9వ రోజు శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారు భక్తులకు సిద్ధిదాత్రి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి నైవేద్యంగా భక్తులు పాటించవలసిన పూజ నైవేద్యంగా పాయసం అన్నం సమర్పించి, నియమాలను పాటిస్తే దోషాలు మరియు దారిద్ర్యం తొలగిపోతాయని ఆలయ అర్చకులు బాలకృష్ణ తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ రాష్ట్రాలు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు రోడ్డు, రైలు మార్గాల ద్వారా వస్తున్నారు. పవిత్రమైన గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకుంటున్నారు

### అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి:

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 30 ( నినాదం):** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎలుగూరి అలివేలు చంటి బాబు శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు వార్డులో కొలువై ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గత 17 సంవత్సరాల నుండి అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. యువత మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి మాలలను ధరించి పూజలు నిర్వహించడం ఆధ్యాత్మికతకు నిదర్శనమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, ఆరెకటిక సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు జమాల్పురి పండరినాథ్ ఉన్నారు.

# త్రిశక్తి పీఠం అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మల్హర్ సెప్టెంబర్ 30 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ త్రిశక్తి పీఠం అమ్మవార్ల ఆశీస్సులు ఈప్రాంత ప్రజలపై ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరుకున్నారు. మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలో కొలువైన జంబూద్వీప శక్తి పీఠపాలిత త్రిశక్తి పీఠ దేవస్థానంను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్తో కలిసిఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వల్లెంకుంటలో అనేక ఏండ్లుగా త్రిశక్తి పీఠాన్ని ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. నవరాత్రోత్సవ సందర్భంగా భవానీ దీక్షలు చేపట్టడం అనవాయితీగా వస్తోందని, అయితే గౌరీమాతను పూజించడం మన తెలంగాణ ప్రాంతంలో గొప్ప సంప్రదాయమన్నారు. గౌరీ మాత అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త అని, అలాంటి దేవతల శక్తి పీఠం గొప్పగా నిర్వహిస్తున్నారనితెలిసి తాము



వచ్చి దర్శించుకున్నామని, దర్శనం తర్వాత గొప్ప అనుభూతికలిగిందని ఆయన తెలిపారు. అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్మాట్లాడుతూ జంబూద్వీప శక్తి పీఠం ద్వారా అర్చకులు సతీష్ గొప్పగాకార్యక్రమాలను నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునే అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు దేవుడికి అనుసంధాన కర్తగా ఉంటూ గొప్ప ఫలితాలు వచ్చేలా పూజలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దుర్గామాత తొమ్మిది రోజుల ఉపవాస దీక్షను చేపట్టిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శక్తిపీఠం గురించి తెలుసుకుని అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. శక్తి పీఠం కృపాకటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకుంటున్నట్లు తెలిపారు.

### జిల్లాలో ఎన్నికల నియమాలని

## ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి

**నిర్మల్ ప్రతినిధి , సెప్టెంబర్ 30 ( నినాదం) :** జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనిఖీ చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా




ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(నినాదం):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించ డానికి సెప్టెంబర్ 30 వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పీ/ఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వ హించడానికి సన్నాహాలు



చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయు ధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దుర్గాదేవి నవరాత్రుల్లో అన్నదానం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్):** దుర్గాదేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్ళఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గాదేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యా త్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంత



వాతావరణంలో దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్. అఫ్జల్, గ్రామ నాయకులు మచ్చ. మురళి, తప్పట్ల శ్రీనివాస్, గందసిరి వెంకటేష్, రామగాని ఈశ్వర్ గౌడ్, నందరపు సాయిలు, నందరపు ఎల్లయ్య, కారింగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ ఉండడు... డిఎం పర్యవేక్షించదు!

**మహాదేవపూర్ సెప్టెంబర్ 30, (నినాదం):** ములుగు జిల్లా ఐటీడీఏ పరిధిలోని మహదేవపూర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ సంస్థ తెలంగాణలోనే మిగులు బడ్జెట్ చూపించుకొని నెంబర్ వన్ గా ఉన్న సంస్థ పట్ల అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత సంవత్సర కాలంగా మహదేవపూర్ సొసైటీకి ఇన్చార్జి మేనేజర్ పాలన కొనసాగుతుంది ఆ మేనేజర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియని పరిస్థితి....ఏ సంతకం కావాలన్నా అధికారి ఉన్నచోటికి కిందిస్థాయి సిబ్బంది పరుగెత్తుకుని వెళ్లి సంతకాలు చేయించుకొని కార్యనిర్వహణ చేసుకోవాల్సి వస్తుంది. కనీసం డిఎం సైతం ఈ సొసైటీ పై పర్యవేక్షించక పోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**నేటికీ సంవత్సరం....**

గతంలో పనిచేసిన జిసిసి మేనేజర్ హరిలాల్ సెప్టెంబర్ 30 2024న రిటైర్ అయ్యాడు. అప్పటి నుండి ఈ సొసైటీకి ఇన్చార్జ్ మేనేజర్ ను నియమించిన ఆ శాఖ అధికారులు కనీసం లాభాల బాటలో నడుస్తున్న సొసైటీ వైపు ఏం జరుగుతుందో కూడా పర్యవేక్షించకుండా క్రింది స్థాయి సిబ్బందిని ఇబ్బంది పెడుతూ సొసైటీ పై చెరగని మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తుండటం ఆ శాఖ అధికారులకే చెందుతుంది.

**మూడు నెలలుగా సందర్శించని డిఎం....**

గత మూడు నెలలుగా మహాదేవపూర్ సొసైటీని ఆ శాఖ డిఎం పర్యవేక్షించకుండా సొసైటీ పట్ల నిర్లక్ష్యం వహిస్తుండటం పలు వివాదాలకు దారితీస్తుంది. ఫోన్ల ద్వారా కార్యాలయాన్ని నడిపిస్తున్న




మేనేజర్ పై కనీస చర్యలు తీసుకోకుండా తాను కూడా అదే బాటలో నడుస్తా అన్నట్టు వ్యవరిస్తుండటం పట్ల పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**గతం వైభవం...**

మహాదేవపూర్ గిరిజన కార్పొరేషన్ సొసైటీ తెలంగాణలో గతంలో లాభాల పంటగా నెంబర్ వన్ గా నిలిచి ఇతర సొసైటీలకు అప్పుగా ఇచ్చిన ఘనత ఉన్న సొసైటీ గత సంవత్సర కాలంగా ప్రస్తుత అధికారుల తీరుతో సొసైటీ దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్న చందంగా మారటం పట్ల పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సొసైటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

**మిర్యాలగూడ సెప్టెంబర్ 30(నినాదం):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ అని పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను తెలంగాణలో అంగరంగ వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకుంటారని 42వ వార్డు మాజీ కౌన్సిలర్ చీదళ్ల సత్యవేణి శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని 42వ వార్డు సీతారాంపురం గీత మందిర్లో బతుకమ్మ సంబరాలను కాలనీ వాసులతో కలిసి సోమవారం రాత్రి ఘనంగా జరుపుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెకు కొత్త అందాన్ని తీసుకువచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఒకే చోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ అని వారు అన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం తెలంగాణ లో మహిళలందరూ రింగురంగులతో బతకమ్మను పేర్చి ఆడుకునే పెద్ద పండగ బతుకమ్మ పండగ అని పువ్వులనే దేవుని గా భావించి బతకమ్మ పండగ మహిళలంతా కలిసి ఆడుతారన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**చింతపల్లి, సెప్టెంబర్ 30( నినాదం)** మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు మంగళవారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఎంతో అందంగా అలంకరించి, ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల ప్రాంగణాలలో, గ్రామ కూడళ్లలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆటలు ఆడుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వింజమూరు గ్రామంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్ర ఆలయము, వీటి నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయము, కుర్మ పల్లి గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం, తీదేడులోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, తదితర ఆలయాల ప్రాంగణాల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలను ఆడారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, మహిళలు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

### అమ్మవారి నవనాత్మక సంబంధంగా అన్నదాన వితరణ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల దుర్గా మాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం పాల్గొని పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రాసన వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, రమేష్ నాయక్, బిసి నాయకులు తిరుమలగిరి అశోక్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు..

### మిర్యాలగూడ ఎంపీటీసీలు

## అత్యధికం మహిళలకు రిజర్వుడు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30(నినాదం):** మిర్యాలగూడ ఎంపిటీసీల రిజర్వేషన్ లో మహిళలు అధికం మండలంలోని 19 ఎంపీటిసి స్థానాలు బిసి, ఎస్టి, ఎస్సీ, జనరల్ స్థానాలు రిజర్వేషన్ కంటే మించి రావడం విశేషం. మండలంలోని శ్రీనివాస్ నగర్ స్థానం బిసి మహిళ, ఐలాపురం బిసి మహిళ, తుంగపాడు బిసి జనరల్, రాయినిపాలెం బిసి జనరల్, తక్కెళ్లపాడు బిసి జనరల్, ఉట్లపల్లి బిసి మహిళ యాద్గారుపల్లి బిసి మహిళ, బాధలపురం బిసి జనరల్, వేంకటాద్రిపాలెం-2 ఎస్సీ మహిళ, రుద్రారం ఎస్సీ జనరల్, ఆలగడప ఎస్సీ జనరల్, తడకమళ్ల ఎస్సీ మహిళ, జప్తివీరప్పగూడెం ఎస్టి జనరల్, కొత్తగూడెం ఎస్టీ జనరల్, గూడూరు ఎస్టీ జనరల్, వెంకటాద్రిపాలెం-1 ఎస్టి మహిళ, కాల్వపల్లి ఎస్టీ మహిళ, వాటర్ ట్యాంకు తండా జనరల్ మహిళ, చింతపల్లి జనరల్ లకు రిజర్వు చేశారు. అదేవిధంగా మండల పరిషత్ అధ్యక్ష పదవీ బిసి జనరల్ కాగా జడ్పిటీసీ బిసి మహిళకు రిజర్వు అయ్యింది. మొత్తం మీద అధికారం బీసీలకే దక్కనున్నది. 19 ఎంపిటీసీ స్థానాల్లో రెండు జనరల్, బిసిలు 8, ఎస్సీలు 4, ఎస్టీలు 5లున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 30( నినాదం):** రానున్న ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో దామరచర్ల వేములపల్లి మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహణ మంగళవారం మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ పార్టీ కార్యాలయములో దామరచర్ల మండల పార్టీ కమిటి ఆధ్వర్యములో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహించారు.. ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ నల్లమోతు భాస్కర్ రావు హాజరై దామరచర్ల మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు.. ఇందుకోసం కార్యకర్తలంతా సమిష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముంది. దుర్గంపూడి నారా యణ రెడ్డి, బైరం సంపత్, ఎండి. యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్యా నాయక్ పాల్గొన్నారు.